# రజక సహకార సంఘము లిమిటెడ్

# బైలాలు

1) సంఘము పేరు, నెంబరు, చిరునామా :

2) రిజిస్ట్రేషన్ చేయబడిన తేది :

3) సంఘము పని ప్రారంభించిన తేది :

4) సంఘమునకు అనుబంధం చేయబడిన సంఘములు, తేదీలు :

6) సంఘ వ్యావహారిక విస్తీర్ణము :

*ముద్రణ :*

**ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ లి.,**

గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్ - 500 001.



రజక సహకార సంఘము లిమిటెడ్

బైలాలు

ది. ...................................... రజక సహకార సంఘము లిమిటెడ్ నెం. ................. రు సహకార సంఘముగా 1964 సం॥రపు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల నెం. **VII** చట్టముక్రింద రిజిష్టర్ చేయబడినది

దీని చిరునామా .......................................................................

గ్రామము ...........................................................................

పోస్టు ...............................................................................

మండలము .......................................................................

జిల్లా ................................................................ అయి యున్నది

దీని కార్యకలాపములు ............................................................ గ్రామము/ గ్రామములు విస్తరించి యుండవలెను ఈ బైలాలలో, దీనిని క్లుప్తముగా సహకార "సంఘము" అని పిలువవలెను. సంఘ చిరునామాలో యెటువంటి మార్పు వచ్చినప్పటికీ 30రోజులలోగా దానిని రిజిస్ట్రారుకు తెలియపరచి మార్పునకు విపుల ప్రచారము నీయవలెను.

2. లక్ష్యములు :

సంఘం ఉద్దేశ్యములు

ఎ) సభ్యులు బట్టలు ఉతికే వృత్తిపని నిర్వహణకు కావలసిన సాధనసామగ్రి, పనిముట్లు, తదితర అత్యవసర వస్తువులను సేకరించుకొనుటకు వసతులను కలిగించుట;

బి) పెట్టుబడి స్వభావముగల పనిముట్లు (ఆస్తులు), సాధన సామగ్రి కొనుటకు అగు పెట్టుబడి నిమిత్తము, గవర్నమెంటు సహాయముతో సేకరించిన (మొత్తములను) ఋణములను, సబ్సిడీని సభ్యులకు పంచుట;

సి) సభ్యులకు లాభదాయకమైనటువంటివన్నీ, తగినటువంటివన్నీ పనులు సమకూర్చుట;

డి) సభ్యులకు, ఉమ్మడిగా, కుటుంబ అవసరములను సేకరించి పెట్టుటలో ఏజంటుగా వ్యవహరించుట;

ఇ) సార్థక ప్రయోజనములకు అప్పు సౌకర్యములను కలిగించుట;

ఎఫ్) సంఘములోని శ్రామిక సభ్యుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచే నిమిత్తము "లాండ్రీ" నడపుట. ప్రభుత్వమునుండి, ప్రజా సంస్థల నుండి, ప్రైవేటు సంస్థలనుండి లేక వ్యక్తులనుండి కాంట్రాక్టులను సంపాదించుట ద్వారా, ఆ కాంట్రాక్టులను సభ్యుల సహాయముతో చేసినగాని, చేయించినగాని వారికి తగిన ఉపాధిని సమకూర్చుట, స్వయం సహాయము, పొదుపు, పరస్పర సహకారము సభ్యులలో ప్రోత్సహించుట; మరియు

జి) లక్ష్యముల సాధనకు, సభ్యుల ఆర్థిక ప్రయోజనములను మెరుగుపరచుటకు, అవసరమైన నిధులను ప్రోగుచేయుట; అయియుండవలెను.

3. సభ్యుల పూచీ :

సంఘ సభ్యులపూచి, వారు చెల్లించిన వాటా ధనమునకు మూడు రెట్లుగా నుండవలెను.

4. వాటా ధనము :

ప్రస్తుతము అనుమతి పొందిన వాటా దనము షేరు ఒక్కంటికి రు.......... చొప్పున రు............. మొత్తమై యుండవలెను వాటా ధనమును వాటా కేటాయింపు జరిగిన వెంటనే యేక మొత్తముగా ఒకేసారి చెల్లించవలెను.

5. సభ్యత్వమునకు అర్హత :

1. (ఎ) ఏ వ్యక్తి అయిన యుక్తవయస్కుడై, స్థిర చిత్తముగలవాడై సంఘ వ్యవహారిక విస్తీర్ణములో నివాసము కలిగియుండి సంఘ సభ్యత్యమునకు దరఖాస్తు చేయుటకు పూర్వము కనీసము ఒక సంవత్సరమైనా బట్టలు ఉతుకుటను వృత్తిగా నిర్వహించుచున్న యెడల సభ్యుడుగా చేర్చుకొనుటకు అర్హుడు.

బి) సభ్యుడుగా ప్రవేశము పొందుటకు, పిమ్మట సభ్యుడుగా నుండుటకు ఈ దిగువ వారు అర్హులుకారు.

i) దివాలా తీసినట్టు ఉత్తరువులను కోరుచు దరఖాస్తుచేసి యుండినగాని దివాలాకోరు కాదని, విముక్తి పొందనివాడుకాని;

ii) నైతిక లోపమువలన చేసిన యే నేరమునకు శిక్షింపడియుండిన గాని, పడిన శిక్షను కొట్టివేయెక లేదా శిక్షపడి మూడు సంవత్సరములింకను నిండనియడలను;

iii) సంఘములోకాని, దాని పెట్టుబడి బ్యాంకులోకాని వేతనోద్యోగి అయిన



లేక

iv) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము (1964 7వ నెంబరు) క్రింద సభ్యత్వమునుండి తొలగింపబడి మరియు, ఆ విధముగా తొలగింపబడిన సంవత్సరము నిండనియడల.

సభ్యుడు చేరిన తరవాత రజక వృత్తిని సంవత్సరముపాటు నిర్వహించని యడల లేదా తాను వ్రాసియిచ్చిన అగ్రిమెంటు ప్రకారము నడచుకొనుటకు తప్పిన యడల ఆ సభ్యుడు సభ్యత్వ అర్హతలను అనుభవించు అర్హతను గోల్పోవును.

6. సభ్యత్వమునకు దరఖాస్తు :

ఎ) సభ్యులుగా చేర్చుకొనబడుటకుగాని వాటాలను కేటాయించవలెనని కాని చేయబడు దరఖాస్తులు, నిర్ణీత నమూనా ఫారమేదైన యున్నయడల ఆ ఫారములో కార్యదర్శిపేర దరఖాస్తు చేయవలెను ఆ దరఖాస్తులో, సదరు దరఖాస్తు దారు, యిదివరలో తానేదైనా సంఘము లేక సంఘములలో సభ్యుడుగానున్న యడల వాటి వివరములను తెలియచేయవలెను. ఆ సంఘములలో చేరిన తేదీలు, అచ్చట తనకున్న వాటాధన వివరములను కూడా తెల్పవలెను, సదరు సంఘము లేక సంఘములలో యిప్పుడు యీ దరఖాస్తు చేసిన తేదీనాటికి ఇంతవరకు, యెటువంటి సేవలను పొందగలిగినాడో ఆ వివరములనుకూడా తెలియచేయవలెను.

ఇటువంటి ప్రతి దరఖాస్తును పాలకవర్గము ఆలోచనలోనికి తీసుకుని ప్రవేశమును అనుమతించవచ్చు, లేదా, త్రోసివేయవచ్చు, త్రోసివేయుటకు ముందు త్రోసివేయుటకుగల కారణములను తెలుపవలెను. పాలకవర్గము, ప్రవేశమును తిరస్కరించదలచినయడల. తిరస్కరించుటకు గల కారణములను లిఖిత పూర్వకముగా ఉదహరించవలెను. ప్రవేశము తిరస్కరింపబడిన సందర్భములో ఆనిర్నయమును, అందుకుగల కారణములను నిర్నయము తీసుకున్న తేదీనుండి 15 రోజులలోగాకాని, సభ్యత్వమునకు దరఖాస్తుచేసిన తేదీనుండి 60రోజులలోగా కాని, ఏది ముందైన ఆ తేదీలోగా, రిజిస్టరుపోస్టుద్వారా, దరఖాస్తుదారునికి తెలియ చేయవలెను, అటువంటి నిర్నయమును, దరఖాస్తుదారునికి దరఖాస్తు చేసిన తేదీ నుండి 60 రోజులలోగా సంఘము తెలియచేయనియడల, దరఖాస్తు తేదీనుండి 60 రోజులు దాటిన పిమ్మట, సంఘము దరఖాస్తుదారుని సభ్యునిగా చేర్చుకొనినట్లే భావింపబడవలెను. కార్యదర్శి అటువంటి ప్రవేశమును అమలుపరచవలెను.

ఆం.ప్ర. స. సంఘముల చట్టము 19వ శెక్షన్ (3)వ సబ్ శెక్షన్ క్రింద

సభ్యుడుగా చేర్చుకోబడిన ప్రతి వ్యక్తి పేరును, లేదా, సదరు శెక్షన్‌లోని విధుల ననుసరించి సభ్యుడుగా చేర్చుకోబడినట్లు భావింపబడిన వ్యక్తి పేరును, సంఘ కార్యదర్శిచే, ప్రవేశ పుస్తకములో, అధికారము గలవారు ఆమోదించిన తీర్మానం ననుసరించి, ముప్పది రోజులలోకాని, సభ్యుడుగా చేర్చుకొనబడినట్లు భావింపబడిన తేదీనుండి ముప్పది రోజులలోకాని, ఆ యా సందర్భమునుబట్టి, నమోదుచేయవలెను.

గమనిక :- నిర్దేశిత నమూనాలో, సభ్యత్వమునకు ప్రవేశము కలగజేసినట్లు తెలుపు రిజిస్టరును కార్యదర్శి కలిగియుండవలెను.

ప్రవేశమును తిరస్కరించినయడల, తిరస్కరింపబడినట్లు దరఖాస్తు దారునకు తెలియచేసిన 60రోజులలోగారిజిస్ట్రారుకు చట్టములోని 76వ శెక్షన్ సబ్ శెక్షన్ (2) క్రింద అప్పీలు చేసుకొనుటకు అధికారము కలదు.

6.(ఎ) సంఘ సేవలను పొందుటకు అర్హత :

ఇవే, లేక యిటువంటి, ఉద్దేశ్యములుగల వేరొక సంఘములో, యిదివరకె సభ్యుడుగా నున్నవాడు ఇటువంటి వేరొక సంఘ సేవలను అనుభవించినవాడు, అదేమాదిరి సేవలను యీ సంఘమునుండి, రిజిస్ట్రారువారి లిఖితపూర్వకమైన అనుమతితో తప్ప అనుభవించరాదు.

**7. పొందదగిన షేర్ల గరిష్ఠ మొత్తము మరియు ప్రవేశ రుసుము :**

ప్రతి సభ్యుడు సంఘములో కనీసము ఒక షేరు తీసుకొనవలసి యుండును ఏ సభ్యుడూ .................. షేర్లకు మించి తీసుకొనరాదు.

సభ్యుడుగా చేర్చుకొనబడిన ప్రతివారు షేరు ఒక్కంటికి రూ............లు చొప్పున ప్రవేశరుసుమును చెల్లించవలెను బదలాయింపబడిన ప్రతి షేరు ఒక్కంటికి రూ................ బదలాయింపు రుసుముక్రింద చెల్లించవలెను.

8.(ఎ) షేరు సర్టిఫికెట్లు :

ప్రతి సభ్యుడు, తాను షేర్ల నిమిత్తము చెల్లించవలసిన మొత్తమునకు పూర్తిగా చెల్లించివేసిన తర్వాత, షేరు సర్టిఫికెటును అధ్యక్ష కార్యదర్శుల సంతకములతోను, సంఘ మొహరుతోను యివ్వవలెను.

బి) షేరు సర్టిఫికెటు గైర్ లితియ అయిపోయిన యడల పాలకవర్గమువారు, తాము ఉచితమని భావించిన రీతిలో తగు ప్రకటనచేసి. నకలు సర్టిఫికెటును యివ్వవచ్చు, అయితె, యివ్వరాదని, అభ్యంతరమేదైన అందినయడల పాలకవర్గమువారు దానిని విచారించి నిర్ణయించవలెను. వారి నిర్ణయమె తుదినిర్ణయము, ఏ సర్టిఫికెటు అయినా చినిగిపోయినా లేక చెడిపోయిన పాలకవర్గము దానిని రద్దుచేయుటకు ఉత్తరువులనిచ్చి, దానిస్థానే, కొత్త సర్టిఫికెటును, పాతదానిని స్వాధీనపరచినమీదట జారీచేయవలెను. ఈ బైలా క్రింద జారీచేయబడిన ప్రతి డూప్లికేటు సర్టిఫికెటుకు రు................. చొప్పున చార్జి వసూలు చేయబడవలెను.

రజక సహకార సంఘము లిమిటెడ్

9. సభ్యునియొక్క షేర్లు లేక అయివేజు బదలాయింపు :

ఏ సభ్యుడూ, తన షేర్లకు లేక అయివేజును, యీ దిగువ పరిస్థితులలో తప్ప, బదలాయించుటకు అనుమతింపబడ కూడదు;

1) సభ్యుడు సదరు షేరును లేక అయివేజును కనీసము ఒక సహకార సంవత్సరముపాటైనా తన పేరుమీద సంఘములో కలిగియుండవలెను; మరియు

2) బదలాయింపు పాలకవర్గమువారు సభ్యుడుగా చేర్చుకున్నవారి పేరుకు మాత్రమే జరగవలెను.

అయితె, ఎటువంటి పరిస్థితులలోను, షేర్ల బదలాయింపు పాలకవర్గమువారి అనుమతిని పొందిననేతప్ప, మరియు బదలాయింపు పొందిన వారి పేరు షేరు బదలాయింపు రిజిష్టరులో నమోదు చేయబడిననేతప్ప, బదలాయింపు అమలులోనికి రాకూడదు.

గమనిక : షేరు సర్టిఫికెటు బదలాయింపు చేయుచు చేసిన ప్రతి ఎండార్సిమెంటు క్రింద కార్యదర్శికాని, పాలకవర్గమువారిచే యిందునిమిత్తము అధికార మీయబడి వేరొకఅధికారి లేక అధికార్లుకాని సంతకము చేయవలెను.

10. షేరు ధనము ఉపసంహరణ :

ఏ సభ్యుడూ సంఘములో తనకున్న షేర్లను వాపసు తీసుకొనుటకు కాని, సభ్యుడుగా చేర్చుకున్న తరవాత 3 సంవత్సరములలోపుగా సభ్యుడు రాజీనామా చేయుటకుకాని అనుమతింపబడకూడదు ఆ గడువు అనంతరము పాలకవర్గము వారి అనుమతితో షేర్లును వాపసు తీసుకొనవచ్చు లేదా సభ్యత్వమునకు రాజీనామా చెయ్యవచ్చు. అయితె, అప్పటికి ఆయన సంఘమునకు బాకీయేమీ ఉండి యుండకూడదు. రెండవది, ఆయన జామీనున్న యే బాకీ తీర్మానము కాకుండ ఉండి యుండకూడదు.

సభ్యుడు సభ్యత్వమునుకు రాజీనామా చేయదలచినయడల ఆయన తన రాజీనామా ఉత్తరమును, రిజిష్టరు పోస్టుద్వారా, సంఘము పేర జామీనుదారు పేర

కూడ పంపవలెను. ఆ రిజిష్టరు పోస్టు ఉత్తరము సంఘమునకు చేరిన తేదీనుండి అమలులోనికి వచ్చును సభ్యత్వమునకు రాజీనామాచేసిన సభ్యుని షేరు ధనము నుండి వాపసు తీసుకొనదలచిన షేర్ల విలువను, ఆ సభ్యునికి, ఆయనకు రావలసిఉంటె డివిడెండుతోసహా యిచ్చివేయవలెను, వాపసు తీసుకున్న లేక యిచ్చివేయబడిన వాటా ధనము, యే సంవత్సరములోనూ, ఆ క్రితము మార్చి 31వ తేదీనాటికి ఉన్న సంఘ మొత్తము వాటా ధనములో 10 శాతమునకు మించి యుండకూడదు. ఈ పరిమితి 11 మరియు 13 నెంబరు బైలాల క్రింద వాపసు యిచ్చివేయబడిన షేరు ధనమునకుతప్ప మిగతా వాటా ధనమునకంతకు వర్తించును.

10. (ఎ) ఏ సభ్యుడైన సంఘ వ్యాపార విస్తీర్ణమునుంచి తన నివాసమును బయటికి మార్చుటవలనకాని, మరేయితర కారణమువలనకాని సభ్యత్వ అర్హతను గోల్పోయిన యడల, సదరు సభ్యుని పేరును సభ్యుల జాబితానుండి తొలగించి తగిన కాలములో ఆయనకు, తాను చెల్లించిన షేరు ధనమును, డివిడెండు యేమైన ప్రకటింపబడిన దానిని యిచ్చివేయవలెను ఇచ్చివేసేముందు, ఆయనవలన సంఘమునకు అప్పుతీసుకున్న సభ్యుడుగాగాని, జామీనుదారుగాగాని, యేమైన రావలసియున్న యడల, దానిని మినహాయించుకొనవలెను.

11. నామ నిర్దేశములు (నామినేషనులు)

1) సభ్యుడు చనిపోయినప్పుడు అంతటితో ఆయన సభ్యత్వము ముగిసి పోవును, ప్రతి వ్యక్తిగత సభ్యుడు, తన అనంతరము, తనకు రావలసిన షేరులేక షేర్ల మొత్తములను లేదా మరేయితరములను యెవరికి చెల్లించవలయునో వారి పేరును నిర్దేశించవచ్చు. ఆ విధముగా నిర్దేశింపబడిన వారి సంఖ్య ఆయనకు సంఘములోనున్న షేర్ల సంఖ్యకు మించి యుండరాదు. ఏ వ్యక్తిగత సభ్యుడైన తనకున్న షేర్లను పొందుటకు ఒకరికన్న యెక్కువ మందిని నిర్దేశించినయడల, సాధ్యమైనంతవరకు, ఆయన మొత్తము షేరు ధనములో యెవరెవరికి యెంతెంత చెల్లించవలెనో స్పష్టము చేయవలెను.

2) సభ్యుడు చేసిన నామనిర్దేశము లేదా అందులో మార్పు లేదా రద్దు.

i) వ్రాతమూలకముగ చేసి, కనీసము యిద్దరి సాక్షుల సమక్షమున సంతకము చేసినప్పుడు; మరియు

ii) ఇందు నిమిత్తము వ్రాయబడుచున్న పుస్తకములలో అది నమోదు చేయబడినప్పుడు మాత్రమే చెల్లుబడి కాగలదు.



3) సభ్యుడు యెటువంటి నామనిర్దేశమును చేయనప్పుడు, సంఘము సభ్యుని మరణానంతరము, సంఘ కార్యాలయములో నోటీసును ప్రదర్శించుట ద్వారా, చనిపోయిన సభ్యుని తాలూకు మొత్తములను వారసులకు న్యాయసంబంధ ప్రతినిధికి యిచ్చివేయుటకు యెవరికైనా అభ్యంతరములుకాని , హక్కులుకాని ఉన్నయడల, వాటిని ఫలానా తేదీలోగా తెలియచేయవలసినదిగా కోరవలెను ఇందునిమిత్తము అభ్యంతరమునుకాని, హక్కులుకాని యేమైన అందినయడల, పాలకవర్గమువారు, అవసరమనుకొన్న విచారణను జరిపి, చనిపోయిన సభ్యునికి, తమ అభిప్రాయము ప్రకారము యెవరు వారసులే కాక న్యాయ సంబంధ ప్రతినిధియో నిర్ణయించవలెను. నిర్ణయించి, ఆ వ్యక్తికే చనిపోయిన సభ్యునికి చెందవలసిన షేరు ధనము లేక వడ్డీని యిచ్చివేయవలెను.

4) చనిపోయిన సభ్యునికి చెందవలసిన వాటాధనము లేక వడ్డీ లేక మరేయితర మొత్తములను చెల్లించునపుడు ఆ విధముగా చెల్లింపబడుచున్న మొత్తములకు, సంఘ సభ్యులనుండి పాలకవర్గము జామీను తీసుకొనవలెను.

12.మాజీ సభ్యుని పూచి, ఆయన ఆస్థిపూచి :

ఎ) 3-వ బైలాలో చెప్పబడినట్లు సంఘ మాజీ సభ్యుడు ఆయన సభ్యత్వమునుండి విరమించునాటికి ఉన్న సంఘ అప్పులకు, విరమించిన తరవాత ఆ తేదీనుండి రెండు సంవత్సరములవరకు బాధ్యత వహించవలసి యుండును షేరు లేక షేర్లను వేరొకరికి బదలాయించిన సభ్యుడు, బదలాయింపు తేదీనుండి రెండు సంవత్సరములవరకు భాధ్యుడైయుండును, చనిపోయిన సభ్యుని తాలూకు ఆస్థి, 3-వ బైలాలో చెప్పబడిన ప్రకారము, ఆయన చనిపోయిన తేదీనాటికి నిలచియున్న సంఘ అప్పులకు, ఆయన అనంతరము రెండు సంవత్సరములవరకు బాధ్యత వహించవలసి యుండును.

బి) (ఎ) వాక్యములో యేమి చెప్పబడియున్నప్పటికి దానితో నిమిత్తము లేకుండ, 1964 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 64 శెక్షన్ ప్రకారము యెత్తివేయబడినప్పుడు సభ్యుడుగా తగ్గిపోయిన మాజీ సభ్యునియొక్క గాని సంఘమును ఎత్తివేయుచు ఉత్తరువులు జారీచేయబడిన తేదీకి అంతక్రితము రెండు సంవత్సరములలోపల చనిపోయిన సభ్యుని తాలూకు ఆస్థి యొక్కగాని బాధ్యత సంఘము లిక్విడేషను చర్యలు పూర్తి అగువరకు ఉండ గలవు అయితే, అటువంటి పూచి, సభ్యుని సభ్యత్వము పోయిన తేదీనాటికి లేదా సభ్యుడు చనిపోవునాటికి నిలచియున్న అప్పులకు సందర్భమునుబట్టి మాత్రమే వర్తించును.

13.సభ్యుని తొలగింపు :

1) సంఘ శ్రేయస్సుకు సభ్యుడు భంగకరముగా వ్యవహరించిన యడల మహాజనసభకు హాజరైన సభ్యులలో మూడింట రెండు వంతుల మంది సభ్యులు ఓటుచేసినప్పుడు నెగ్గిన తీర్మానము ప్రకారము పాలకవర్గము యే సభ్యునైన అతని కేమైన ఆక్షేపణలున్నయడల తెల్పుకొనుటకు కవకాశమిచ్చి సభ్యత్వము నుండి తొలగింపవచ్చు

2) పై(1)వ వాక్యములో తెల్పబడిన తీర్మానమును రిజిస్ట్రారు ఆమోదించు వరకు, ఆ వాక్యమునునుసరించి, సభ్యుడు తొలగింపబడరాదు.

14.నిధులు :

సంగ నిధులను యీదుగువ చూపిన అన్ని పద్దతులలో నేని, కొన్నింటి ప్రకారముకాని సేకరించవచ్చును.

i) వాటా ధనము;

ii) ప్రవేశ రుసుము మరియు బదలాయింపు రుసుము;

iii) ఫిక్సిడ్ మరియు పొదుపు డిపాజిట్లు;

iv) ప్రభుత్వము వాటాధనము;

v) ప్రభుత్వము నుండి అందుకొన్న నిధులు;

vi) విరాళములు;

vii) సబ్సిడీలు గ్రాంటులు;

viii) ఇతర ఋణములు;

పై సేకరించిన నిధులు వెంటనె ఖర్చుచేయుటకు అవసరములేని యడల, రిజిస్ట్రారు ఆమోదించిన ప్రకారము పెట్టుబడి పెట్టవచ్చు.

15.డిపాజిట్లు మూడు రకములైనవి ఉండవలెను :

(ఎ) ఫిక్సిడ్ (బి) పొదుపు (సి) రికరింగ్ (పునరావృత్తి)

**(ఎ) ఫిక్సెడ్ డిపాజిట్లు :**

i) పాలకవర్గమువారు, తాము కోరినప్పుడు, సభ్యులనుండి, యితరుల నుండికూడ ఫిక్సెడ్ డిపాజిట్లను బ్యాకింగు రెగ్యులేషన్స్ చట్టమునకు లోబడి



అంగీకరించవచ్చు, సభ్యులు యివ్వదలచిన ఫిక్సెడ్ డిపాజిట్లకె ప్రధమ గణ్యత యివ్వబడవలెను రు. 5ల తక్కువ మొత్తమునకుకాని, దాని గుణిజమునకు తప్పినకాని, ఆరు నెలల తక్కువ కాలమునకుకాని ఫిక్సెడ్ డిపాజిట్ తీసుకొనబడరాదు ఫిక్సడ్ డిపాజిట్ అనగా నిర్ణీతకాలమునకు డిపాజిట్గా తీసుకొనబడరాదు ఫిక్సెడ్ డిపాజిట్ అనగా నిర్ణీతకాలమునకు డిపాజిటుగా తీసుకొనబడు నిర్ణీత మొత్తము.

ii) ఫిక్సెడ్ డిపాజిట్లమీద వడ్డీని 100కి సంవత్సరమునకు ................ మించి వసూలు చేయబడరాదు. ఏ సభ్యునినుండికాని, సహకార సంఘమునుండికాని సంవత్సరమునకు తగ్గని కాలమునకు, రు 100లకు తగ్గని మొత్తమునకు అంగీకరించిన యడల, దానిపై 100కి సంవత్సరమునకు రు.............లకు హెచ్చని మొత్తమును వడ్డీగా చెల్లించవచ్చు, ఫిక్సెడ్ డిపాజిట్పై వడ్డీని సంవత్సరమునకొకసారికాని, డిపాజిటు యిచ్చినప్పుడు ఒప్పందము చేసుకున్న ప్రకరాము కాని చెల్లించవలెను.

iii) అయితె గడువును మరో ఆరు నెలలకు తక్కువ కాకుండా త్రిప్పి వ్రాయుచున్నట్లు, సంఘ కార్యాలయమునకు వ్రాతమూలకమైన కోరిక, మొదటిగడువు ముగియక పూర్వమె అందనియడల డిపాజిట్ యెంతకాలమునకు యివ్వబడినదో ఆ గడువు ముగియుటతో వడ్డీ నిలచిపోవును అయితే, మొదటి గడువు ముగిసిన తరవాత సంఘము డిపాజిటు గడువును తిరిగి పొడిగించవలెనను నిర్బంధములేదు. పొడిగించుటకిష్టము లేని యడల, ఆ అయిష్టతను తెలియపరచు తేదీ వరకు, వడ్డీని మొదలు నిర్నయించునున్న ప్రకారము చెల్లించవలెను.

(బి) పొదుపు డిపాజిటు :

ప్రతి రజక సభ్యుడు, తాను సభ్యుడుగా నున్నంతకాలము, తాను సంపాదించిన ప్రతి రూపాయిలోను 8 పైసలను పొదుపు డిపాజిటు కాతాకు జమ కట్టుచుండవలెను ఆ ప్రకారము జమకట్టిన మొత్తము రు 10లు కాగానే, దానిని షేరుధన కాతాకు సంఘము జమ వ్రాయవలెను షేరుధన కాతాలో మొత్తము బైలాలో చెప్పబడిన గరిష్ఠ స్థాయికి చేరుకొనిన తరవాత 'రికరింగ్' డిపాజిటు కాతాకు, సభ్యుడు నిర్నయించుకున్న గడువు చేరువరకు కట్టవలెను.

(సి) రికరింగ్ డిపాజిట్ :

సభ్యుడు సంఘమునకు, ప్రతి నెలా ఒక రూపాయి చొప్పునకాని, కొన్ని రేట్ల

చొప్పునకాని, 12,24,45,85 లేక 132 నెలలపాటు విడువకుండా డిపాజిటు చేయు మొత్తములకు రికరింగ్ డిపాజిటు అని పేరు, నెలకు రూపాయి చొప్పున రికరింగ డిపాజిటును 12,24,45,85 లేక 132 నెలలు యిచ్చు సభ్యుడు 13వ, 26వ, 47వ, 86వ, 134వ నెల ముగియుటకు పూర్వము వరసగా రు. 12-50, 25-00, 50-00, 102-50, లేక రు 180-50లను ఆ యా డిపాజిటునుబట్టి అందకొనును ఈ మొత్తమునుండి 12,24,45,85 లేక 132 మొత్తములను అసలు, ఫాయిదాలు చెల్లించినట్లుగా ఖర్చు వ్రాయవలెను. ( ప్రతి రికరింగు డిపాజిటరు యే నెలకైతే రికరింగ్ డిపాజిటు మొత్తమును చెల్లించుచున్నాడో, దానిని ఆ క్యాలెండరు నెలాఖరులోపుగా చెల్లించవలెను అట్లుచేయుటకు తప్పినయడల ప్రతి రూపాయి ఒక్కింటికి నెలకు లేక అందలి భాగమునకు.............. పైసలు చొప్పున యెన్ని రూపాయలు బాకాయిపడినదో అన్ని రూపాయలకు చెల్లించవలసి యుండును, రికరింగ్ డిపాజిటరు తాను చెల్లింపవలసిన మొత్తములు బకాయిపడి, ఆ బకాయి నాలుగు నెలసరి వాయిదాలకు, సరిసమానమైన, లేదా, మించిన యడల అతని కాతాను వెంటనే ముగించవలెను ఐతె పాలకవర్గమువారు ఆ కాతాను తిరిగి తెరవదలచినయడల అట్లు చేయవచ్చును కాగా, సదరు డిపాజిటరు, నిర్ణీత జరిమానాను, ఆరోజువరకు చెల్లించవలసిన మొత్తాలను చెల్లించవలెను లేదా డిపాజిటరు చెల్లించిన యావత్తు మొత్తమును ఆ మొత్తముమీద అయిన వడ్డీని, మొదటి రేటులో 2/3 వంతుకు మించకుండా లెక్కగట్టి యిచ్చివేయవలెను అయితె డిపాజిటు చేయబడిన మొత్తము సంఘంలో కనీసం ఒక సంవత్సరమైనా ఉండి యుండవలెను సంఘమునుండి రికరింగ్ డిపాజిటరుకు చెందవలసిన మొత్తమును పూరాగాని, కొంతగాని డిపాజిటరు యే మాసమునకైనా చెల్లించవలసిన మొత్తము క్రింద జమకట్టుకొనుటకు సంఘమునకు అధికారము కలదు, రికరింగ్ డిపాజిటరు పాలకవర్గమువారి అనుమతితో, తన రికరింగ్ డిపాజిట్ పద్ధతిని, యీ సంఘ బైలాలు అనుమతించిన వేరొక పద్ధతికి దేనికైనా మార్పు చేసుకొనవచ్చు.

16.ఇతర ఋణములు :

పాలకవర్గము, ఫిక్సెడ్ డిపాజిట్ల రూపములోనేకాక, యితర విధములుగ సభ్యులనుండికాని, సభ్యులు కానివారినుండి కాని, ప్రభుత్వమునుండికాని, 1964 సహకార సంఘముల 7వ చట్టము క్రింద రిజిష్టరు చేయబడిన సంస్థలనుండి కాని, రిజిస్ట్రారు అనుమతితో అప్పు చేయవచ్చును.

17.గరిష్ఠ ఋణాధికారము :

డిపాజిట్ల రూపములోకాని, యితర రూపములోకాని, సభ్యులనుండి లేదా



సభ్యులు కానివారినుండి సేకరించిన ఋణాల మొత్తం ఎప్పుడు కూడ, చెల్లింపబడిన వాటాధనము క్షేమనిధి కలిసిన మొత్తమునకు ఇరుబది (20) రెట్లకు మించరాదు.

18.సంఘం నిర్వహణ :

మహాజనసభవారు దఫదఫాల చేయు తీర్మానములకు లోబడి సంఘ నిర్వహణ యావత్తు................. సభ్యులకు మించని పాలకవర్గముచే సాగింపబడును ఈ సభ్యులు మహాజనసభచే యెన్నుకొనబడుదురు. పాలకవర్గ సభ్యుల పదవీ కాలము 5 సంవత్సరములు సభ్యులు యెన్ను కొనబడిన యెన్నికఫలితములు ప్రకటింపబడిన తేదీనుండికాని, ఎన్నికనాటికి పదవిలోనున్న వర్గము గడువు పూర్తి అయిన తేదీకి మరునటిరోజు నుండికాని, యేది ముందైతె అప్పటి నుండి, పదవీకాలము ప్రారంభమగును.

19. పాలకవర్గ సభ్యులు, 1964 సం॥రము ఆం.ప్ర. స.సం. నిబంధనల క్రింద దఫదఫాల సవరింపబడిన ప్రకారము, యెన్నుకొనబడవలెను ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 7 (1964) శెక్షన్ 31 (2) (బి) ప్రకారము రిజిస్ట్రారు పదవీకాలమును పొడిగించిననేతప్ప పాలకవర్గ సభ్యులు యావన్మంది పదవీ కాలము పూర్తి అయిన వెంటనె, తమతమ పదవులను ఖాళీచేయవలెను పాలకవర్గ సభ్యులు యావన్మంది ఒకేసారి నిర్ణీత గడువు ఐదు సంవత్సరములకు, యెన్ను కొనబడవలెను.

మధ్యంతరముగా యేర్పడిన ఖాళీ లేక ఖాళీలు మిగత సభ్యులచే పాలకవర్గ సమావేశములో, కోఆప్షన్ ద్వారా, భర్తీ చేయబడవలెను, ఆ ప్రకారము కో-అప్ట చేసుకొనబడిన సభ్యులుకూడా యే సంవత్సరములో పాలకవర్గము గడువు ముగియునో ఆ సంవత్సరము జూన్ 30వ రోజున తమ స్థానమును ఖాళీచేయవలసియుండును పాలక వర్గములో యేదేని ఒక స్థానము భర్తీకాక ఉన్నంత మాత్రమున పాలకవర్గముయొక్క చర్యలు చెల్లవనుటకు వీలులేదు, పాలకవర్గములోని యే సభ్యుడైనను సంఘ కార్యదర్శికి రాజీనామా ఉత్తరము పంపుచు తనపదవికి రాజీనామా చేయవచ్చు సదరు రాజీనామా, అది పాలకవర్గముచే ఆమోదింపబడిన తేదినుండి అమలులోనికి వచ్చును.

పాలకవర్గము తనలోనుండి యెవరినైనా తొలగించి, అతని స్థానములో వేరొకరిని యెన్నుకోవచ్చు. ఆ ప్రకారము యెన్నుకొనబడిన సభ్యుడు మొత్తము పదవీకాలములో మిగిలిపోయిన కాలమునకు మాత్రమే పదవిని నిర్వహించును.

20. పదవీ నిర్వాహకుల ఎన్నిక :

పాలకవర్గమునకు యెన్ను కొనబడిన సభ్యులు తమలో నుండి ఒక అధ్యక్షుని

ఉపాధ్యక్షుని, యెన్నుకొనవలెను.

21.పాలకవర్గము :

పాలకవర్గము సంఘ వ్యవహారములను చర్చించుటకు కనీసము నెలకొక సారైనాకాని, అంతకన్నా తరచుగాకాని సమావేశము కావలెను పాలకవర్గ సమావేశమునకు ...................... పాలకవర్గము ముందున్న అంశములన్నియు అధిక సంఖ్యాకుల ఓట్లనుబట్టి నిర్ణయింపబడవలెను, ఓట్లు సమానముగా వచ్చినప్పుడు అధ్యక్షుడు లేక సభాధ్యక్షత వహించిన సభ్యుడు "కాస్టింగ్ ఓటు " అనగా అదనముగా మరోఓటు కలిగియుండును పాలకవర్గ సభ్యుడెవ్వరూ తన స్వవిషయము చర్చకు వచ్చినప్పుడు సదరు పాలకవర్గ సమావేశములో నుండరాదు.

పై పేరాలో యేమి చేప్పబడినప్పటికి దానితో నిమిత్తములేకుండ, పాలకవర్గ సభ్యులలో కనీసము 5 గురు సభ్యులుకాని రిజిస్ట్రారుకాని పాలకవర్గ సమావేశము యేర్పాటు చేయవలసినదిగా " రిక్విజిషన్ " యిచ్చినయడల, సదరు రిక్విజిషన్ తేదీనుండి 15రోజులలోగా పాలకవర్గ సమావేశమును కార్యదర్శి యేర్పాటు చేయవలెను. పాలకవర్గ సమావేశమునకు (7 పూర్తిరోజుల వ్యవధి నోటీసు ) ఉండవలెను.

22.పాలకవర్గ సమావేశమునకు హాజరగుట :

పాలకవర్గమునకు నామినేటు చేయబడిన సభ్యులుకాక, యితర సభ్యుడెవరైనా, పాలకవర్గము యొక్క మూడు వరుస సమావేశములకు హాజరుకాని యడల, ఆయన పాలకవర్గ సభ్యత్వమును కోల్పోవును అయితె, తమ హాజరు కాకపోవుటకుగల కారణములను తెల్పుచు సభ్యత్వమును పునరుద్దరించవలసినదిగా వ్రాతమూలకముగ కోరినయడల పాలకవర్గము ఆయన సభ్యత్వమును పునరుద్దరించవచ్చు అయితె, పాలకవర్గము పదవీకాలము మొత్తముమీద ఒక్కసారికన్నా మించి పునరుద్దరించబడరాదు.

23.పాలకవర్గ సభ్యుల అనర్హత :

ఎ) బైలా నెం.5 (బి) క్రింద సభ్యత్వమునకు చేర్చుకొనబడుటకు లేక ఉండుటకు అనర్హతలుగా చెప్పబడినవాటిని కలిగియున్నవాడు.

బి) సంఘ వేతనోద్యోగికి దగ్గర బంధువు, బంధుత్వము కలవాడు.

సి) సంఘమునకు మూడు మాసముల కాలమునుండి బకాయి పడినవాడు, సంఘమునకు లేదా వేరొక సంఘమునకు బకాయిపడినవాడు.

డి) సంఘముతో, యేదేని క్రయవిక్రయ లావాదేవీలలో, ప్రత్యక్షముగాకాని పరోక్షముగాకాని స్వప్రయోజనమును-యేర్పరచుకున్న వాడు; మరియు

ఇ) సంఘమునకు లేదా సంఘ సభ్యునకు ప్రతికక్షి పక్షమున న్యాయవాదిగా నిలచినవాడు.

పాలకవర్గ సభ్యుడుగా యెన్నబడుటకు లేదా సభ్యుడుగా కొనసాగుటకు అర్హుడుకాడు.

24.పాలకవర్గముకున్న అధికారములు :

బైలాలు యిచ్చిన సాధారణ అధికారములకు యెట్టి భంగములేకుండ పాలకవర్గమునకు యీ దిగువ చూపిన అధికారములుకూడ యివ్వబడినవి.

ఎ) సంఘము యేర్పాటుకు, రిజిస్ట్రేషను తీసుకొనిన చర్యలకైన ఖర్చులను చెల్లించుటకు.

బి) i) డెప్యుటేషనుమీద సహకార శాఖనుండి తీసుకొనబడిన ఉద్యోగులను తప్ప, యితర వేతనోద్యోగులను, దఫదఫాల నియమించుటకు సస్పెండ్ చేయుటకు ప్రమోషన్ యిచ్చుటకు, తొలగించుటకు, తగ్గించుటకు;

ii) వేతనోద్యోగుల అధికారములను మరియు వారికి యిచ్చు భృతిని నిర్ణయించుటకు, రిజిస్ట్రారుచే ఆమోదింపబడిన ప్రత్యేక బైలాలలో ఉదహరింపబడిన ప్రకారము, ఆ యా పరిస్థితులనుబట్టి, ఆ యా మొత్తములలో హామీనికోరుట;

iii) సంఘం వ్యవహారముల నిర్వహణ నిమిత్తము దఫదఫాల పడు అవసరములనుబట్టి నిధులను సేకరించుటకు, అప్పుచేయుటకు, మరేయితర విధముగానైనా సంపాదించుటకు;

సి) సభ్యులను చేర్చుకొనుటకు;

డి) ఉప సంఘములను, ప్రత్యేక సంఘములను సంఘ వ్యాపారమునకు సంబంధించిన వాటిని నియమించుటకు;

ఇ) ప్రోవిడెంటు, తదితర నిధులను, బైలాలలో నిర్దేశింపబడిన ప్రకారము స్థాపించి నిర్వహించుటకు;

ఎఫ్) సంఘము పక్షమున కాంట్రాక్టులను చేసుకొనుటను వాటికి సంబంధించిన షరతులను నిర్ణయించుకొనుటకు, అన్ని అగ్రిమెంట్లను పత్రములను వ్రాసుకొనుటకు, సంఘ వ్యాపారరీత్యా రశీదులను యిచ్చుటకు;

జి) సంఘము తరపునకాని, సంఘమునకు వ్యతిరేకముగాకాని అభియోగములను చేయుటకు, నిర్వహించుటకు, ఎదురొడ్డుటకు రాజీపడుటకు;

హెచ్) సంఘము తరపున షేర్లను, ప్రభుత్వ తదితర సెక్యూరిటీలను ఎండార్స్ చేయుటకు, విక్రయించుటకు, బదలాయించుటకు లేక మరే విధముగానైనా వ్యవహరించుటకు, మరియు అధికారములను పాలకవర్గములో ఒకరికి లేక అంతకు మించినవారికి దత్తము చేయుటకు;

ఐ) బ్యాంకుల కాతాలపై లావాదేవీలను జరుపుటకు, ఒకరికి లేక అంతకు పైబడినవారికి అధికారమిచ్చుటకు;

జె) సంఘ వ్యాపార నిర్వహణకు ఉప నిబంధనలను రూపొందించుటకు.

25. అద్యక్ష ఉపాధ్యక్షుల అధికారములు :

పాలకవర్గము, దఫదఫాలచేయు తీర్మానములకు లోబడి, సంఘ అధికారులకు యి దిగువ అధికారములుండును;

ఎ) సంఘ వ్యవహారములన్నింటిపైన అధ్యక్షునకు సర్వాధికారములుండును ఆయన, పాలకవర్గ తీర్మానముద్వారా సంఘ ఆస్థులు, నగదు సరుకులు యెవరెవరి ఆధీనములో నుండవలెనో యేర్పాటుచేయవచ్చు;

బి) అధ్యక్షుడు లేనప్పుడు, అధ్యక్షుడు అధికారమిచ్చినప్పుడు ఉపాధ్యక్షుడు అధ్యక్షుని అధికారములను నిర్వహించవలెను.

26.కార్యదర్శి అధికారములు :

పాలకవర్గము వేతన కార్యదర్శిని నియమించవచ్చు, ఆయనకు యీ దిగువ అధికారములుండవలెను.

ఎ) అధ్యక్షుని అధికారమునకు లోబడి కార్యదర్శి సంఘ కార్యనిర్వహణాధికారమును కలిగియుండవలెను. సంఘం తరపున ఆయన అభియోగంలను చేయుటనుకాని, చేసిన అభియోగములకు యెదురొడ్డుటకుకాని బాధ్యతగల అధికారి, సంఘము పేర వ్రాయుబడు పత్రములు, బాండ్లు ఆయన పేరుతో వ్రాయబడవలెను;

బి) పాలకవర్గము ఆయనకు, దఫదఫాల, దత్తముచేయు అధికారములను చలాయించుచుండవలెను.

సి) పాలకవర్గమువారు నిర్ణయించిన పరిమితులకు లోబడి బ్యాంకు కాతాలపై



లావాదేవీలు జరుపుటకు ఆయనకు అధికారముండవలెను;

డి) i) సంఘమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరములను నడుపుటకు అక్కౌంటు పుస్తకములను, రిజిస్టర్లను వ్రాయించుటకు;

ii) ఉపనిబంధనల ప్రకారము సంఘ వ్యాపారమును నిర్వహించుటకు;

iii) డిపాజిట్లను తీసుకొనుటకు ఇందునిమిత్తము రూపొందించబడిన నిబంధనల మేరకు డిపాజిటు సర్టిఫికెట్‌లను జారీచేయుటకు గడువు పూర్తి అయినమీదట ఆ మొత్తములను వడ్డీతో సహా యిచ్చివేయుటకు;

iv) బడ్జెట్ కేటాయింపుకు లోబడి, ప్రతి పద్దుకు పాలకవర్గమువారు నిర్నయించిన పరిమితులకు లోబడి, కంటింజెంటు ఖర్చులను చేయుటకు;

v) సంఘ సభ్యత్వమునకు దరఖాస్తు తీసుకొని వాటిని రికార్డు చేయుట; పిమ్మట పాలకవర్గము యెదట ఉంచి పాలకవర్గము నిర్నయమును, 1964 సహకార సంఘముల చట్టము 19(3) శెక్షన్ నిర్దేశించు గడువులోపున, దరఖాస్తుదారులకు తెలియచేయుటకు;

vi) సంఘమునకు చెల్లింపబడిన మొత్తములన్నిటికి రశీదులనిచ్చుటకు; కాగా తీసుకున్న మొత్తములకు సంఘము పేర యివ్వబడు రశీదులు, బాండ్లు కార్యదర్శి, పాలకవర్గములోని మరోయిద్దరు, అందులో ఒకరు అధ్యక్షుడు లేక ఉపాధ్యక్షుడు, సభ్యులచే సంతకము చేయబడవలెను; మరియు

vii) సంఘ వ్యాపార నిర్వహణకుకాని రిజిస్ట్రారు కోరికమేరకుకాని, ఓచర్లను, రశీదులను, ఆస్థి అప్పుల నివేదికను, తదిదర పత్రములను లేక నివేదికలను సిద్దము చేయుటకు;

ఆయన బాధ్యుడై యుండవలెను;

మహాజనసభ ఆమోదించిన బడ్జెట్ కేలాయింపునకు లోబడి, పాలకవర్గం దఫదఫాల, సిబ్బంది యెంత ఉండవలసినది, ప్రతివారి జీతముల స్కేళ్ళు, బత్తెములు యే విధముగా ఉండవలసినది నిర్నయించుటకధికారము కలిగియుండవలెను ఒక్క కార్యదర్శితప్ప, సిబ్బంది యావన్మంది అధ్యక్షులచే నియమింప బడవలెను;

ఇ) సంఘములో పనిచేయు ప్రతి ఉద్యోగి యీ దిగువ శలవులు వాడు కొనుటకు అర్హత కలిగియున్నాడు, ఐతే, యే ఉద్యోగి శలవును వాడుకొనుట హక్కుగా భావించిరాదు. శలవులు నిరాకరించినమీదట అప్పీలు చేసుకొనుటకువీలులేదు.

కాజువల్ లీవు – సంవత్సరమునకు పదిరోజులు

ప్రివిలేజి శలవు– డాక్టరు సర్టిఫికెటుతో కాని, లేక ప్రతి పదకొండు మాసముల ద్యూటీకి ఒకనెల శలవు

సంఘ సిబ్బందికి యావన్మందికి కాజువల్ శలవను కార్యదర్శి, ప్రివిలేజి శలవను అధ్యక్షుడు శాంక్షన్ చేయుటకు అధికారము కలిగియున్నారు.

ఎఫ్) అధ్యక్షుడు సిబ్బందికి జరిమానా వేయుటకు, సస్పెండ్ చేయుటకు, పనినుండి తొలగించుటకు (డిస్మస్) ఆధికారము కలిగి యున్నారు, జరిమానా విషయంలో తప్ప, అధ్యక్షుడు విధించిన ప్రతి యితర శిక్షమీద పాలకవర్గమునకు అప్పీలు చేసుకొనుటకు అవకాశమున్నది. రు.5/– లకు మించని జరిమానా విధించుట తప్ప, మరేయితర శిక్షను, విధించుటకు పూర్వము అతనిమీద చర్య తీసుకొనుటకు గల కారణములను లిఖితపూర్వకముగ అతనికి తెలియపరిచి, తన్ను తాను సమర్ధించుటకు వీలైనన్ని అవకాశములను, స్వయముగా సంజాయిషీయిచ్చు అవకాశముతోసహా, యివ్వవలెను. శిక్ష విధించుచు జారీచేయబడిన ఉత్తరువులను శిక్ష యెందుకు వేయబడుచున్నదో కారణములను తెల్పుచు సదరు ఉద్యోగికి, వ్రాత మూలకముగ అందచేయవలెను.

శిక్ష విధించుచు యివ్వబడిన ఉత్తరువులపై ఆ ఉత్తరువు తేదీనుండి మూడు మాసములు దాటిన తరువాత చేసుకొనుటకు వీలులేదు.

27. తన బైలాలలో మహాజనసభలు చేయుటకు అవకాశమున్న సంఘము యేర్పాటుచేసిన మహాజనసభల ఖర్చులకుతప్ప యితర సంఘములు యేర్పాటుచేసిన సభలకుగాను విరాళములీయరాదు.

28. 1) సంఘంలో యే బాపతు ఉద్యోగమునకూ, ఆ బాపతుకు నిర్దేశింపబడిన యోగ్యతలుండిననేతప్ప వేతనోద్యోగిగాకాని, వేతనాధికారిగాకాని నియమింప బడకూడదు. ఆ బాపతు ఉద్యోగమునకు రిజిస్ట్రారు నిర్దేశించిన ప్రకారము హామీ యివ్వకపోయిననూ ఆ యా ఉద్యోగిగా, అధికారిగా నియమింపబడకూడదు.

2) నిర్దేశించిన ప్రాప్తికి యోగ్యతలు లేనివన్నీ రిజిస్ట్రారు నిర్ణయించిన గడువులోపల, ఆయన నిర్నయించిన ప్రకారము హామీ యివ్వనివారిని ఉద్యోగములో నుండనీయరాదు.



29. సహకార చట్టము, చట్ట నిబంధనలు, యీ బైలాలకు అనుగుణముగా సంఘ వ్యవహారములు నిర్వహణకు ఉప నిబంధలను రూపొందించుకొనుటకు పాలకవర్గమునకు అధికారము కలదు. సదరు ఉప నిబంధనలు, ఆమోదము నిమిత్తము, రిజిస్ట్రారుకు పంపబడవలెను.

30.ఉప సంఘములను నియమించు అధికారము :

తనకు అవసరమని తోచిన ఉప సంఘములను పాలకవర్గము నియమించి వాటికి, యిదమిద్దమనే అధికారములను దత్తము చేయవచ్చు.

31.పాలకవర్గ సేవలు ప్రతిఫల రహితములై యుండవలెను :

పాలకవర్గ సభ్యుల సేవలు ప్రతిఫల రహితములై యుండవలెను. పాలకవర్గ సభ్యులూ, యీ బైలాప్రకారము, పాలకవర్గముచే నియమింపబడిన ఉప సంఘములు సభ్యులూ, పాలకవర్గమువారిచే నిర్ణయింపబడిన రిజిస్ట్రారు ఆమోదమును పొందిన ప్రకారం టి.ఎ., డి.ఎ., లను తీసుకొనుటకు అర్హులు.

ఐతే వీరు యిదేరోజునకాని యీ సమీప తేదీనకాని మరే యితర సంఘము లేక సంఘముల తాలూకు సభలకు హాజరై పొల్గొన్నప్పుడు వాటి నుండి ఆ ప్రయాణీకులకు టి.ఎ., డి.ఎ., లను తీసుకొనుటకు అర్హులుకారు టి.ఎ., డి.ఎ., లకు తీసుకొను సభ్యులు, తాము మరేయితర సంఘము లేక సంఘములనుండి యీ ప్రయాణమునకు టి.ఎ., డి.ఎ., లను కోరియుండలేదని తీసుకొనలేదనీ విధిగా ధృవీకరించవలెను.

32.ఉద్యోగుల సేవా నిబంధనలు :

ఉద్యోగములకు తీసుకొనుట సేవా నియమములు, ఎంపికచేయు అధికారి అర్హత, ఉద్యోగములకు స్కేళ్ళనిర్ణయము, క్రమశిక్షణ చర్యలు మొదలైనవి ప్రత్యేక నియము నిబంధనలకు లోబడి యుండవలెను అవి పాలకవర్గమువారిచే రూపొందించబడి, రిజిస్ట్రారు ఆమోదమును పొందినవై యుండవలెను.

33.మహాజనసభ :

సంఘ వ్యవహారములకు సంబంధించిన తుది నిర్నయాధికారము అన్ని విషయములలోనూ, మహాజనసభదై యుండవలెను పాలకవర్గము, మహాజనసభ సమావేశములను సహకార సంవత్సరములో సంఘ వ్యవహారములను చర్చించుటకు కనీసము ఒక్కటైన యేర్పాటు చేయవలెను ఐతె, యీ బైలాలప్రకారము పాలకవర్గమునకు దత్తము చేయబడిన ఆధికారముల విషయములో మహాజనసభ జోక్యం కలుగజేసుకొనరాదు. మహాజనసభ పరిష్కరించదగిన విషయములలో యీ దిగువ విషయములుకూడ ఉండవలెను.

i) పాలకవర్గమునకు సభ్యుల ఎన్నిక, తొలగింపు, పాలకవర్గ సభ్యులపై వచ్చిన ఫిర్యాదుల విచారణ;

ii) రిజిస్ట్రారుకు సాలుసరి నివేదిక సమర్పణ;

iii) ఆడిట్ రిపోర్టును, సాలుసరి నివేదికను, సంఘ ఆర్థిక పరిస్థితిని సమీక్షించుట;

iv) నికర లాభముల పంపిణీ;

v) బైలాలకు సవరణ;

vi) సభ్యుల తొలగింపు;

vii) ఆదాయ, వ్యయ అంచనాల పట్టికను ఆమోదించుట;

viii) పెట్టుబడి బ్యాంకుకాని, మరేయితర సంఘమునకుకాని సంఘమును అనుబంధము చేయుట;

ix) పెట్టుబడి బ్యాంకుకుకాని, మరేయితర సంఘమునకుకాని ప్రతినిధుల నెన్నుకొనుట;

x) పాలకవర్గముపై యే వ్యక్తిగత సభ్యుడైన ఫిర్యాదుచేసినయడల దానిని విచారించుట;

xi) రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించు వివరణల పట్టికల తయారీ;

సర్వసభ్య సమావేశము

ఎ) సర్వసభ్య సమావేశమును పాలకవర్గము యెప్పుడైనా పిలవవచ్చు. అయితే, అటువంటి సమావేశము సహకార సంవత్సరములో కనీసము ఒక్కసారైనా పిలువబడి జరపవలెను.

బి) సర్వసభ్య సమావేశములో సంఘ మహాజనసభ సభ్యులు యావన్మంది పాల్గొనవలెను.

సి) సర్వసభ్య సమావేశమును పాలకవర్గము యెప్పుడైనా యేర్పాటు చెయ్యవచ్చు. మొత్తము సభ్యులలో మూడింట రెండు వంతుల మంది యిచ్చిన నోటీసు అందిన 40రోజులలో, లేదా, రిజిస్ట్రారు లేక ఆయనచే అధికారము పొందినవారు కోరినప్పుడు సర్వసభ్య సమావేశము పిలవబడవలెను.

డి) సర్వసభ్య సమావేశమువేళ, స్థలము, తేదీ వివరములను తెలుపుచు నోటీసును 15 రోజులు ముందుగా యివ్వవలెను అటువంటి నోటీసు సభ్యులకు యీ



దిగువ చూపిన యే పద్ధతిలోనైనా పంపబడవలెను:-

సభ్యులమధ్య నోటీసును సర్క్యులేట్ చేయుటద్వారా;

"లోకల్ డెలివరి " ద్వారా ; లేక.

సర్టిఫికెట్ ఆఫ్ పోస్టింగ్ తీసుకునె పోస్టుద్వారా;

ఇ) సర్వసభ్య సమావేశమునకు కోరం (కనీస హాజరుసంఖ్య) 25 కాని సభ్యుల పట్టికలోనున్న వారిలోనున్న వారిలో మూడింట ఒకవంతు మందికాని, ఏది తక్కువైతే అంతమంది.

ఎఫ్) అధ్యక్షుడుకాని, ఉపాధ్యక్షుడుకాని, యిద్దరూ లేనప్పుడు, యిందు నిమిత్తము, హాజరైన సభ్యులనుండి యెన్నుకొనబడిన వేరొకరుకాని సర్వసభ సమావేశమునకు అధ్యక్షత వహించవలెను.

జి) ఓట్ల లెక్కింపులో సమానముగా వచ్చినయడల, సభాధ్యక్షునకు రెండప (కాస్టింగ్) ఓటు ఉండును.

34. ఏ సభ్యుడైనా సంఘము నేవిధముగానైనా మోసము చేసినయడల లేదా ఆయన సాధారణ నడవడిక, అతని సభ్యత్వమునుండి తొలగించవలసి వచ్చు నదిగా నున్నయడల, ఆయనను, 13-వ నెంబరు బైలా ప్రకారిము తొలగించు అవకాశము మహాజనసభకు కలదు సంఘమునకు ప్రధాన బాకిదారుగానున్న సభ్యుడు, తనవద్దనుండి బాకీ వసూలుకు సంఘమును కోర్టుకీడ్చి జప్తువరకు తెచ్చినయడల, ఆ కారణముచేతనే ఆయనకి సభ్యత్వము రద్దయిపోవును ఈ ప్రకారము సభ్యత్వమునుండి తగ్గింపబడిన వ్యక్తికి సంఘమునుండి రావలసిన యావత్తు మొత్తములను, సంఘమునకు ఆయన ఇవ్వవలసిన మొత్తములేమైన యున్న ఎడల, వాటిని మినహాయించి, యిచ్చివేయవలెను. మరియు ఆయన సభ్యత్వము నుండి తగ్గిపోయిన నాటికి సంఘము యివ్వవలసిన బాకీలకు, 3-వ నెంబరు బైలాలో చెప్పబడిన ప్రకారము. రెండు సంవత్సరములవరకు పూచీ వహించి యుండును.

35. సంఘమును, యే యూనియనుకైనా, తగిన వ్యవహారిక విస్తీర్ణములో నున్నప్పుడు అనుబంధము చేయుటకు మహాజనసభకు అధికారము కలదు. ఈ సంఘము యే తరగతికి చెందియున్నదో, ఆ తరగతికి, యూనియన్‌కుచెంది, రిజిస్ట్రారుచే రిజిష్టరు చేయబడినదై యుండవలెను యూనియన్, సంఘముల తినిఖీకి యేర్పడినదై యుండవలెను. తనిఖీ నిధిక్రింద యెంత మొత్తము చెల్లించ వలెనో మహాజనసభచే నిర్ణయింపబడవలెను. ఈ నిర్ణయమునకు యూనియన్, లేదా, తనిఖీ సంస్థయొక్క మరియు రిజిస్ట్రారుయొక్క ఆమోదము లభించియుండవలెను. అయితే, ఈ విధముగా

ఒక సంవత్సరములో చెల్లింపబడు మొత్తము రు. 25/–లకు మించి యుండరాదు.

36. అధ్యక్షుడు సర్వసభ్య సమావేశమునకు హాజరైనప్పుడు సభకు అధ్యక్షత వహించవలెను. అధ్యక్ష, ఉపాధ్యక్షులు హాజరుకానప్పుడు, సర్వసభ్య సమావేశము, తమలోనుండి ఒకరిని సభాధ్యక్షత వహించుటకు యెన్నుకొనవలెను. సభలోనున్న సభ్యులకు తల ఒక ఓటు ఉండును, బైలా నెం. 13రులో చెప్పిన విషయములు తప్ప మిగతా విషయములన్నియు హాజరైన సభ్యులు అధిక సంఖ్యాక ఓట్లచే నిర్ణయింపబడవలెను. ఓట్లు సమానముగా వచ్చినప్పుడు సభాధ్యక్షునకు మరియొక్క (కాస్టింగ్) ఓటువేయు అధికారము కలదు.

37. మహాజనసభ, పాలకవర్గసభ, లేక మరేయితర ఉపసంఘ సమావేశ వివరములను సంఘ బుక్కులో పొందుపరచి సమావేశమునకు అధ్యక్షత వహించిన వారిచే చివర చేవ్రాలు చేయబడవలెను.

38. బైలాల సవరణ సర్వసభ్య సమావేశముచే చర్చింపబడి. సమావేశములో హాజరైయున్న సభ్యులలో అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడవలెను. సదరు సవరణ ఆ సమావేశములో చర్చింపబడునని అంతకు పూర్వమె నోటీసు యిచ్చియుండవలెను. మీటింగు ఆయిన 30 రోజులలోగా, ఆమోదింపబడిన సవరణ నిమిత్తము రిజిస్ట్రారుకు పంపబడవలెను.

ఋణములు

39. 1. ఋణములు సభ్యులకు మాత్రమె యివ్వబడవలెను. తనకేదో హక్కు ఉన్నట్లుగా సభ్యుడెవరూ ఋణమును అడుగుట వీలులేదు. ఋణమునకు అందిన దరఖాస్తులను పాలకవర్గము చర్చించి పైసలు చేయవలెను.

2. ఋణములను దరఖాస్తులను నిర్దేశిత ఫారములో కార్యదర్శి పేర పంపబడవలెను. కార్యదర్శి వాటిని పాలకవర్గము ముందు ఉంచవలెను.

3. ఋణమునకు సార్థక ప్రయోజనములకు మాత్రమె యివ్వవలెను. ఈ దిగువ చూపబడినవి మాత్రమె సార్థక ప్రమోజనములుగా పరిగణింపబడవలెను.

1) పనిముట్లు, ముడిసరుకులు లేక తమ పరిశ్రమకు కావలసిన యితర వస్తువుల కొనుగోలుకు;

2) నివాస గృహముల నిర్మాణము, క్రమము లేక మరామతులు;

3) లాండ్రికి చేయబడిన ఋణముల తీర్మానము;

4) చిల్లర ఋణముల తీర్మానము;



5) ఆహార ధాన్యములు మొదలైన నిత్యజీవితావసర వస్తువుల కొనుగోలు;

6) శుభాశుభ కార్యములకు, రు. 100/–లు మించని; ఖర్చులకు.

7) విద్యా సంబంధమైన ఖర్చులు;

40. సంఘము యిచ్చిన అప్పు ఏదైన సద్వినియోనగము కాలేదని పాలకవర్గము అభిప్రాయపడిన యడల, పాలకవర్గము తక్షణము, ఋనమొత్తమును వడ్డీతోసహా, వసూలు చేయవలెను నిర్ణీత గడువు ముగియువరకు ఆగ నక్కరలేదు.

41. ఏ సభ్యుడుకాని, తాను తీసుకున్న ఋణము వాటాధనమునకు ఋణముల క్రింద అసలు మొత్తము రు. 3.000 లకు మించి యుండకూడదు, పై గరిష్ట మొత్తములకు, లోబడి, సమిష్ఠి కుటుంబ సభ్యులకు యిచ్చు ఋణముల మొత్తము, ఒక వ్యక్తి సభ్యునకివ్వదగిన మొత్తమునకు మించి యుండరాదు.

42. సంఘము ఋణములపై, సభ్యులనుండి వసూలుచేయు వడ్డీరేటు నూటికి సంవత్రమునకు రు ............లకు తగ్గి, రు. ............ లకు మించి, యుండరాదు దీనిని సంఘ మహాజనసభ యెప్పటికప్పుడు నిర్ణయించుచుండవలెను వడ్డీ రోజువారీ నిలవలపై లెక్కకట్టబడవలెను.

43. ఋణములకు యీ దిగువ పద్ధతులలో ఒకటికి లేక అంతకు మించిన ప్రకారము హామీ తీసుకొనబడవలెను.

1) ఋణమును కోరే సభ్యునకు డిపాజిటు యేమైన ఉన్నయడల దాని హామీమీద డిపాజిటు మొత్తములో 90 శాతమునకు మించని మొత్తమును యివ్వవచ్చు.

గమనిక : హామీమీద, పైవాక్యములో యేర్పరచిన పరిమితులకు లోబడి యివ్వబడిన ఋణములు, 46వ బైలాలో నిర్ణయింపబడిన గరిష్ట మొత్తమునకు భిన్నముగా యే వ్యక్తిగత సభ్యునకుగాని సమిష్ఠి కుటుంబసభ్యులకుకాని, లేక, వ్యక్తిగత సభ్యునకు లేదా సమిష్టి కుటుంబసభ్యులకున్న షేర్లనుబట్టి లెక్కగట్టబడిన పరిమితులకు మించి యివ్వబడకూడదు.

2) అప్పుతీసుకొనువారి వ్యక్తి సమిష్టి బాధ్యతమీదను మరియు ఒకరు లేక యిద్దరు జామీనుదారుల పూచీమీదనూ యివ్వవచ్చు. 12 రెట్లు మించి యుండరాదు. మరియు అయితె, సభ్యుడు జామీను ఉండగల మొత్తము, తనకున్న షేర్లలో షేరు ఒక్కంటికి (20) ఇరుబది రెట్లకు మించి యుండరాదు.

3) అప్పుతీసుకొను సభ్యుని పేరుతోఉండి, తనఖా వగైరాలులేని స్థిరాస్థిపై సదరు ఆస్థి మార్కెట్ ధరలో, 50 శాతం మేరకు

44. సంఘము ఋణములను యిచ్చునప్పుడు సంఘములోనే డిపాజిటుగల సభ్యుని దరఖాస్తునకు ప్రథమగణ్యత నీయవలెను మిగతా ఋణములకు శాంక్షన్ వారీగా యివ్వవలెను.

45. 1) మొత్తమును సభ్యుడు తన వీలు ప్రకారము తేలిక వాయిదాలలో గడువు తేదీలోపల చెల్లించవచ్చు. రూపాయికి తక్కువ మొత్తములను తీసుకొనరాదు. వడ్డీ బాకీయున్న అసలుమీదనె, లెక్కగట్టబడుచుండవలెను.

2) అసలుకాని, వడ్డీకాని లేక వాయిదాకాని చెల్లించవలసిని తేది శెలవ రోజైనయడల ఆ తరవాతవచ్చు "పనిచేయురోజు" సదరు ఋణము లేక ఋణవాయిదా చెల్లించవలసిన తేదీగా పరిగణింపబడవలెను.

46. ఋణము ఎందుకొరకు చేయబడినదో దాని సంభావమునుబట్టి, పాలకవర్గము ప్రతిరోజు తీర్మానకాలమును నిర్నయించవలెను, అసలు వడ్డీ బకాయలమీద వడ్డీ 100కి సంవత్సరమునకు ................. ప్రకారము విధింపబడవలెను.

47. సంవత్సరమునకు సభ్యునిచే, వెనుకటి సభ్యునిచే లేక చనిపోయిన సభ్యునిచే చెల్లింపబడిన బాకీయేమైన ఉన్నయడల, సదరు సభ్యునికి, వెనకటి సభ్యునికి లేక చనిపోయిన సభ్యునికి సంఘములోనున్న షేరుధనము డిపాజిటు లేక యితర మొత్తములనుండి చనిపోయిన సభ్యుని తాలూకు అస్థులనుండి రాబట్టుకొనుటకు సంఘమునకు అధికారము కలదు మరియు పై విధముగా బాకీక్రింద జమకట్టబడగా, మిగిలిన మొత్తమే అ సభ్యుని లేక వెనకటి సభ్యునికాతాకు జమకట్టబడును.

48. సంఘముకు బాకీఉన్న సభ్యుడు సొమ్ము జమకట్టునప్పుడు సదరుమొత్తమును యీ క్రిందచూపిన వరసలో జమకట్టవలెను.

అతడు చెల్లించవలసిన రుసుములు, జరిమానాలు, పోస్టు రిజిస్ట్రేషన్ ఖర్చులు తదితర చిల్లర ఖర్చులు, తరువాత వడ్డీక్రింద ఆ తరువాత అసలుక్రింద జమకట్టవలెను.

49. అప్పు మొత్తము సరిగా వినియోగించనప్పుడు పాలకవర్గము సదరు అప్పును రద్దుచేసి అప్పుకాతాను వెంటనే ముగించవలెను. ఆవిధముగా మూసివేసిన పిమ్మట, ఆ విషయమును ఋణగ్రస్తునకు పాలకవర్గము తెలియచేయవలెను. అప్పుకాతా ముగించునాటికి అతను అసలు, వడ్డీలక్రింద యివ్వతేలిన మొత్తమును కూడ తెలియచేయవలెను ఋణగ్రస్థుడె సభ్యుడు ఆ విధముగా యివ్వతేలిన మొత్తముపై కాతా ముగించిన తేదీనుండి బాకీ పూర్తిగా వసూలు యిచ్చు తేదీవరకు 100కి సంవత్సరమునకు........................ చొప్పున బాకీపడిన సభ్యునినుండి వసూలు చేయవలెను. ఆలస్యములేకుండ బాకీ వసూలుకు సత్వర చర్యలు తీసుకొనవలెను.

రజక సహకార సంఘము లిమిటెడ్

50. జామీనుదారుడు చనిపోయినప్పుడు, లేదా 10-ఎ బైలా ప్రకారం సభ్యుడుగా తగ్గిపోయినప్పుడు ఆ విషయమును, అప్పుతీసుకున్న సభ్యుడు, సంఘమునకు, వెంటనె, తెలియజేయవలెను మరియు. తాను చెల్లించవలసిన అప్పు అసలు మొత్తమును, పాలకవర్గమునకు ఆమోదకరమైన ఒకరు లేక అంతకు మించిన కొత్త జామీనుదార్లతో కలసి వ్రాసి యివ్వవలెను, పాలకవర్గమువారు నిర్ణయించిన తేదీలోపుగా అప్పు తీర్చివేయుటకు యేర్పాట్లు జరగని యడలనూ, కొత్తగా జామీనుదారుని లేక జామీనుదారులను హాజరుపెట్టనప్పుడూ, లేక సంఘములో అప్పుతీసుకున్న సభ్యుడు పాలకవర్గము అనుమతి పొందకుండ వేరొకచోటునుండి అప్పుచేసినప్పుడూ, ఎప్పుడైనా పాలకవర్గమునకు, హామీ సరిపోలేదని తోచిన మీదట, అదనపు హామీని యివ్వవలసినదిగా కోరగా సభ్యుడు ఆ విధముగా యిచ్చుటకు తప్పినప్పుడు లేక యిచ్చిన హామీ, పాలకవర్గము నిర్ణయించిన గడువులోపుగా సరిపడునట్లు చేయనప్పుడు, ఋణ తీర్మానమునకు పెట్టిన గడువుతో నిమిత్తములేకుండ ఆయన అప్పు కాతాను వెంటనే ముగించి, 49వ బైలాలో చెప్పబడిన మేరకు చర్య తీసుకొనబడవలెను ఇటువంటి కాతాల విషయములోకూడ అప్పు ముగింపుచేసిన తేదీనుండి చెల్లింపబడిన తేదీవరకు 100కి సంవత్సరమునకు............ చొప్పున వడ్డీ వసూలు చేయబడవలెను.

51. సభ్యుడెవరైనా, ఎప్పుడైనా, సభ్యత్వమునకు అనర్హుడని తేలినప్పుడు ఆయన పేరును, 10-వ బైలా ననుసరించి సభ్యుల జాబితానుండి తొలగించవలసి వచ్చినప్పుడు లేదా, 13 మరియు 34 బైలాల ప్రకారము సభ్యత్వమునుండి తొలగింపబడినప్పుడు, సభ్యునకు అప్పుకాతాఉంటె దానిని, ఋణతీర్మానము గడువుతో నిమిత్తములేకుండ, వెంటనే మూసివేసి కాతాముగింపు తేదీవరకు యివ్వతేలిన వడ్డీతో సహా అసలు, వడ్డీ మొత్తమును వసూలు చేయుటకు సత్వర చర్యలను తీసుకొనవలెను. ఆ ప్రకారము యివ్వతేలిన మొత్తముపై 100కి సంవత్సరమునకు .................. వడ్డీచొప్పున, అప్పుకాతా ముగింపు తేదీనుండి బాకీ చెల్లింపు తేదీవరకు లెక్కగట్టి, దానితోసహా, వసూలు చేయవలెను.

## పనిపాటల నిర్వహణ

52. సంఘము తరపున ప్రజాసంబంధమైనవికాని, ప్రైవేటువికాని పని పాటలనునిర్వహించుటకు కాంట్రాక్టులను సంతకము చేయుటకు పాలకవర్గమునకు అధికారము కలదు ఈ పనులను, చిన్నచిన్న జట్లకు సబ్ కాంట్రాక్టులను యిచ్చుట ద్వారాకాని, వారిని రోజుకూలీమీద నియమించుకొనుట ద్వారాకాని, 'పీస్‌వర్క్' పద్దతిలోకాని యేర్పాటు చేసుకొనవచ్చు కావలసిన సంఖ్యలో సభ్యులు దొరకనప్పుడు పాలకవర్గము, సభ్యులుకానివారినికూడ, అవసరము మేరకు వినియోగించుకుని

తగినభృతిని వారికి యివ్వవచ్చు తమకు అప్పగింపబడిన లేక, కేటాయించబడిన పనుల నిర్వహణకు, రోజుకూలి పనుల నిర్వహణకు పాలకవర్గము సభ్యులతో అగ్రిమెంట్లు వ్రాసుకొనవచ్చు, అటువంటి కాంట్రాక్టులను నిర్వహించుటలో తప్పినయడల, కార్మికుల కాంట్రాక్టుకు భంగము చట్టము **XIII** (1859) క్రింద చర్య తీసుకొనవచ్చుకూడ.

ఆర్థిక సహాయము

53. తమకు అప్పగించబడిన పనులను సక్రమముగ నిర్వహించుటకు పాలకవర్గము సభ్యులలో వ్యక్తులకుకాని జట్లకుకాని ఆర్థిక సరుపాయముకూడ చేయవచ్చు ఇటువంటి ఆర్థిక సదుపాయమునకు అవకాశమిచ్చు విధముగా ఉపనిబంధనలను రూపొందించుకొనవలెను, ఈ ఆర్థిక సహాయము సభ్యులు సదరు పనిని చేసినందుకు సంపాదించుకున్న భృతి మొత్తమునుండి వసూలు చేయబడవలెను ఇటువంటి ఆర్థిక సహాయమును కోరవ్యక్తి సభ్యుడు, ఒకరినిగాని, అంతకు మించినవారిని గాని జామీను యివ్వవలసి యుండును అటువంటి ధనసహాయముపై నూటికి నెలకు ................. మించకుండా వడ్డీ వసూలు చేయవలెను.

54. ఋణములు సాధారణముగ, వ్యక్తి హామీమీద, అనగా పరస్పరమైన జామీనుమీద యివ్వబడవలెను ఋణముగా యిచ్చిన ధనముతో కొనిన పనిముట్లను కూడా సంఘము, అదనపు పూచీ (Collatreal security)గా తీసుకొనవలెను.

ఋణములకొరకు చేయబడు దరఖాస్తులన్నియు, నిర్ణీత సమూనా ఫారమేదైన ఉన్నయడల అందులో, కార్యదర్శి పేర వ్రాయుబడవలెను ఆయన వాటిని పాలకవర్గము ముందు, ఆలోచన నిమిత్తము ఉంచవలెను.

సమిష్ఠి క్రయములు

55. సభ్యులకు కావలసిన కుటుంబావసర వస్తువులను కాని మరే యితర అవసర వస్తువులనుకాని పాలకమర్గము టోకుగా కొనవచ్చును ఐతే, ఆవిధ సమిష్ఠిక్రయము చేయునప్పుడు, సభ్యుల తరపున ఏజంటుగా మాత్రమె కొనవలెను. ఆ క్రయములో ఏర్పడిన నష్టములకు సంఘము యెటువంటి బాధ్యతలను వహించరాదు. కొనుగోలు చేయునప్పుడు, సభ్యులకు కావలసినమేరకు, నగదు రూపములో చెల్లించగలవారి తరపున మాత్రమె, చేయవలెను. కొనుగోలులకు చెల్లించగల స్థోమతున్న సంఘమునుండి అప్పుపొందగల స్థోమతున్న వారికి మాత్రమె సరుకులను కొనవలెను. ఈ లావాదేవీలను చూపు లెక్కలు, రిజిస్ట్రారు నిర్దేశించు సమూనా ఫారములో వ్రాయబడవలెను. ఈ కొనుగోళ్ళ నిమిత్తము పాలకవర్గము నిబంధనలను, రిజిస్ట్రారు ఆమోదమునకు లోబడి రూపొందించుకొనవచ్చు.



56. చీఫ్ ఆడిటరుగాని, ఆయననుండి అధికారమును పొందిన వేరొకరుకాని ప్రకటించిన తరవాతనూ, ఆడిటు సర్టిఫికెటు జారీ అయిన పిమ్మటనూ, సంఘ నికర లాభములు యీ దిగువ చూపిన విధముగా పంచిపెట్టబడవలెను.

i) నికర లాభములలో 25 శాతం క్షేమనిధికి తీసుకొనిపోబడవలెను.

ii) సంఘ, ఆడిటు ఖర్చును భరించనియడలను, 1994 సంవత్సరపు ఆం.ప్ర. సహకార నిబంధనలలో 48వ నిబంధన క్రింద నిర్దేశింపబడిన, ఆడిటు స్కేలు ప్రకారము ఫీజు చెల్లించనియడలను, నికర లాభములో 10 శాతం మొత్తమును ఆడిటుకొరకు కేటాయించవలెను.

iii) రు. 2,500లకు మించని పద్దతిని, నికర లాభములలో 1 శాతం, ఆం. ప్ర. రాష్ట్ర సహకార యూనియన్‌చే నిర్వహింపబడు విద్యానిధికి జమకట్టబడవలెను.

iv) మిగిలిన మొత్తములో నుండి .......

ఎ) గత మార్చి 31 తేదీనాటికి సభ్యుల కాతాలలో నిలచియున్న వాటాధనముమీద ................ శాతమునకు మించకుండ డివిడెండును చెల్లించవలెను;

బి) సంఘముద్వారా సభ్యులు పొందిన సప్లయిలమీదగాని, కాంట్రాక్టు పని సందర్భముగా సంఘమునకు సభ్యులుచేసిన సేవలమీదకాని, మహాజనసభవారు, పాలకవర్గమువారి శిఫారసుపైన నిర్ణయించిన ప్రకారము రిబేటును, రిజిస్ట్రారు అనుమతిపొంది నికర లాభములలో 25 శాతమునకు మించకుండ, సభ్యులకు యివ్వవచ్చు;

సి) మహాజనసభవారు తమ వివేచన దృష్టితో కోరితె, సంఘ సిబ్బందికి రెండు నెలలకు మించని జీతమును బోనసు రూపములో యివ్వవచ్చు;

డి) నికర లాభములలో 5 శాతం మొత్తమునకు మించకుండ, 1890 సం॥రపు ధర్మాదాయ చట్టము 2-వ సెక్షన్ క్రింద నిర్ణయింపబడిన ధర్మకార్యముల నిర్వహణ నిమిత్తము సాముదాయక ప్రయోజన నిధికి చేర్చబడవలెను.

పై చెప్పిన విధముగా పంపిణి జరగకుండ మిగిలిపోయిన మొత్తమును, పంపిణికాక, పంపిణీకివీలుకాని మొత్తములను సంఘ సంక్షేమనిధికి చేర్చవలెను.

క్షేమనిధి

57. i) క్షేమనిధి సంఘమునకంతకు చెందినదై యుండవలెను అనుకోని నష్టములు వచ్చినప్పుడు ఆదుకొనుటకు యీ నిధి ఉపయోగపడు చుండును. ఈ నిధి అవిభాజ్యము యే ఒక్క సభ్యునికీ దీని పై హక్కులేదు

ii) 1964 సం॥రపు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 7, సెక్షన్ 46లో చెప్పబడిన విధముగాతప్ప మరొకవిధముగా యీ నిధిని పెట్టుబడి పెట్టుటకు వీలులేదు.

iii) సంఘమును ఎత్తివేసినమీదట క్షేమనిధీ, యీ సంఘ నిధులూ, తన పరము చేయవలసినదనియు, యీ దిగువ చూపిన విధముగా సంఘ బాకీలను తీర్చగా మిగిలిన బాకీలను తీర్చుటకు యీ నిధులు కావలసియున్నదనియు లిక్విడేటరు కోరవలెను.

ఎ) సంఘము తీర్చవలసిన బాకీలు;

బి) చెల్లింపబడిన వాటాధనము వాసను;

సి) సంఘ సభ్యులు చెల్లించిన వాటాధనముపై, సంఘము ఎత్తివేయబడు నాటికి చెల్లింపబడవలసిన డివిడెండు

iv) ఈ బైలాలలోని పై (iii)వ వాక్యములో వివరింపబడిన చెల్లింపులు పోగా మిగిలిన నిధులను 1964 ఆంధ్రప్రదేశ్ సహకార నిబంధనల ప్రకారము వినియోగించవలెను.

58. వివిధములు :

ఏ బైలాలలకు సవరణకాని, మార్పుకాని, రద్దుకాని, కొత్తగా బైలాను చేర్చుటకాని సర్వసభ్య సమావేశముద్వారా తప్ప జరగకూడదు. లేక సర్వసభ్య సమావేశములో, అధిక సంఖ్యాకులు ఓటుచేసినతప్ప ఆమోదింపబడినట్లు పరిగణింపబడరాదు. లేదా రిజిస్ట్రారు దానిని ఆమోదించి. రిజిస్టరు చేసిన తరవాత కాని అమలులోనికి రాకూడదు.

అయితే, రిజిస్ట్రారు దృష్టిలో, బైలాలకు సవరణ సంఘ శ్రేయస్సుకు అవసరమనికాని, వాంఛనీయమనికాని బావింపబడినయడల, ఆయన 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల నిబంధనలలో 11వ నిబంధన నిర్దేశించినరీతిని బైలాలకు సవరణను ప్రతిపాదించి. దానిని రిజిస్టరు చేయవలెను. ఆ సవరణకుగల ప్రభావము సంఘముచేసిన యే బైలా సవరణకుగల ప్రభావమును తీసిపోదు.

59. సంఘము 1964 సం॥ర ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల 7-వ చట్టము ప్రతిని, 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల నిబంధనల ప్రతిని, సంఘ బైలాల ప్రతిని కడపటిసారిగా ఆడిటు చేయబడిన ఆస్తి అప్పుల పట్టిక (Balance sheet) ప్రతిని, లాభనష్టముల కాతా ప్రతిని, పాలకవర్గ సభ్యుల జాబితా ప్రతిని రిజిస్టరు



ఆఫీసులో ఆఫీసువేళలలో సభ్యుల తనిఖీకి ఉచితముగ అందుబాటులో ఉంచవలెను సభ్యులెవరైనా తనుకు సంబంధించిన లావాదేవీలుగల రిజిస్టర్లను, పుస్తకములను చూడగోరిన యడల అనుమతించవలెను.

60. సంఘం తన భవనమునుకాని అందులో యే భాగమునుకాని, అది యెందునిమిత్తము యేర్పడినదో ఆపనికి పనిని తనిఖీ చేయుటకుతప్ప తాను ఉపయోగించకూడదు. ఇతరులను ఉపయోగించ నీయకూడదు. ఆయన సలహామేరకు వ్యవహరించవలెను.

61. 1964 సం॥ ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘయుల చట్టము, 1964 ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘయుల నిబంధనలు లేకయూ బైలాలు అన్వయించుటలో సందేహములు వచ్చినప్పుడు వాటిని సహకార సంఘముల రిజిస్ట్రారుకు తెలియ పరిచి, ఆయన సలహా మేరకు వ్యవహరించవలెను.

62. సంఘము, ప్రతి సంవత్సరము, రిజిస్ట్రారు నిర్దేశించిన ప్రకారము:

ఎ) జమాఖర్చుల నివేదికను;

బి) లాభనష్టముల నివేదికను;

సి) ఆస్థి అప్పుల నివేదికను; మరియు

డి) రిజిస్ట్రారు దఫదఫాల, సూచించు యితర నివేదికలను తయారు చేయవలెను.

ఈ నివేదికను మార్చి 31 తేదీనాటికి ఉన్న ప్రకారము సంవత్సరము ముగించవలెను మార్చి 31వ తేదీతో ప్రతి సంవత్సరము ముగిసిన 15 రోజులలోగా యీ నివేదికను రిజిస్ట్రారుకు పంపబడవలెను.

63. సంఘము లేక పాలకవర్గము తన వేతన సిబ్బందిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యకు సంబంధించినదికాక సంఘ వ్యవహారములకు సంబంధించిన వివాదమేదైనా;

ఎ) సభ్యుల పూర్వసభ్యుల మరియు సభ్యులకు పూర్వపు సభ్యులకు, మరియు, మృత సభ్యులను సంబంధించిన యితర వ్యక్తులమధ్య,

బి) ఒక సభ్యుడు లేక పూర్వసభ్యుడు లేక సభ్యునకు, పూర్వపు సభ్యునికి లేక మృత సభ్యునికి సంబంధించిన వ్యక్తికి సంఘము, దాని కమిటి లేక అధికారి, ఏజంటు లేక సంఘపు ఉద్యోగిమధ్య,

లేక

సి) సంఘము లేక దాని కమిటి మరియు పూర్వపు కమిటి, యే అధికారి లేక పూర్వపు అధికారి, పూర్వపు ఏజంటు లేక పూర్వపు ఉద్యోగి లేక మృతిచెందిన అధికారి, ఏజంటు లేక మృతిచెందిన సంఘపు ఉద్యోగిమధ్య,

లేక

డి) సంఘము మరియొక సంఘము మధ్య యేర్పడిన తగాదా పరిష్కారము నిమిత్తము రిజిస్ట్రారుకు పంపబడవలెను.

ఇ) వివాదమునకు సంబంధించిన ప్రతిపాదన తనకు అందిన వెంటనె రిజిస్ట్రారు,

ఎఫ్) వివాదమును తానే స్వయముగా విచారించదలచవచ్చు,

లేక

జి) ప్రభుత్వముచే యిందు నిమిత్తము అధికారమివ్వబడిన వ్యక్తికి పరిష్కారం నిమిత్తము పంపవచ్చు.

హెచ్) పరిష్కారము కొరకు యే మధ్యవర్తి (ఆర్బిటేటరు) కైన పంపవచ్చు:

రిజిస్ట్రారు యొక్క లేదా యీ వివాద పరిష్కారము నిమిత్తము యేర్పాటు చేయబడిన వేరొక వ్యక్తి యొక్క, పరిష్కారము నిమిత్తము పంపబడిన నిర్నయం లేక తీర్పు, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 76వ సెక్షన్ 1-వ సబ్ సెక్షన్‌లోనున్న విధులకు లోబడి, తుది పరిష్కారముగా, భావింపబడవలెను. అది, దిగువ పద్దతులలో యే విధముగానైన అమలుజరుపబడవచ్చు.

ఎ) రిజిస్ట్రారు ద్వారా జిల్లా కలెక్టరుకు దరఖాస్తు చేసుకొనుచూ, నిర్నయ ప్రకారము లేదా తీర్పు ప్రకారము రావలసిన మొత్తమును, భూమిశిస్తు బకాయి వసూలు చేయునట్లుగానే వసూలు చేసిపెట్టవలసినదిగా కోరవచ్చు;

బి) ఈ విషయముపై అధికార విస్తీర్ణముగల సిటిసివిల్ కోర్టుకు దరఖాస్తు చేసుకొనుచు ఆ నిర్నయము లేక తీర్పు తనదిగానే భావించి డిక్రీని అమలు చేయవలసినదిగా కోరవచ్చు;

సి) ఏ జిల్లా సహకారాధికారి వ్యావహారిక విస్తీర్ణములో వివాదమేర్పడినదో ఆ జిల్లా అధికారికి దరఖాస్తుచేసుకొనుచూ 1964 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 70వ సెక్షన్‌లోను 1964 ఆంధ్రప్రదేశ్ సహకార



సంఘముల నిబంధనలలో 52వ నిబంధనలలోను చెప్పబడిన ప్రకారము, నిర్నయమును లేక తీర్పును అమలు జరిపించవలసినదిగా కోరవచ్చు.

64. సంఘముచే యివ్వబడవలసియుండి, భారత కాలదోష చట్ట ప్రకారము కాలదోషము పట్టేలోపల తీసుకొనబడని మొత్తములు సంఘ క్షేమనిధికి చేర్చబడవలెను.

65. సంఘములో సభ్యుని పేరనున్న వాటాధనముపైన, మరేయితర మాజీ సభ్యునిపేర, చనిపోయిన సభ్యునిపేరనున్న మొత్తములపైన హక్కుకలదు; ఆ సభ్యునిచే, మాజీ సభ్యునిచే చనిపోయిన సభ్యునిచే లేక చనిపోయిన సభ్యుని ఆస్థివలన సంఘమునకు తీర్చవలసిన బాకీలక్రింద సంఘము ఆ మొత్తములను జమకట్టవచ్చు.

66. సంఘము తన సభ్యుల జాబితాను, వారివారి పూర్తి చిరునామాలతో సహ ప్రతి సహకార సంవత్సరము చివరితేదీని ఉన్న ప్రకారము, తయారుచేసి, సదరు సహకార సంవత్సరము ముగిసిన నెలరోజులలోగా రిజిస్ట్రారుకు అందచేయవలెను. అటువంటి జాబితా ప్రతి నొకదానిని సంఘ రిజిష్టర్డు కార్యాలయములో, కార్యాలయము పనిచేయు వేళలలో, ఉంచి, సంఘ సభ్యులచే తనిఖీకి అందుబాటులో నుంచవలెను. మరియు, సదరు జాబితా ప్రతులను సభ్యులెవవరైనా కోరినయడల, పాలకవర్గమువారు, నిర్ణయించినమేరకు రుసుమును వసూలుచేసి, ప్రతులను అందచేయుట కార్యదర్శి విధియై యున్నది.